# తుపానులో తృణం....

కీ. శే. పూడిపెద్ది వెంకటరమణయ్య •

ఉత్త నాలుగురోడ్లూ కలసే ఆ నడుమను-ఒక చెట్టు నీడను చీకటింట వచ్చి కూర్చున్నాడు-వాని చుట్టూ తిరిగి ఆడుకుంటున్నాడు- ఆరేండ్ల పిల్లవాడు-నారాయణా ! నారాయణా ! అని అరుస్తున్నాడు- ధర్మం ధర్మం అని అడుగుతున్నాడు. అటూయిటు పోవద్దని పిల్లవాని సదలిస్తున్నాడు.

పదుగురు నడిచే రాదారి, బళ్ళూ గుర్రాలూ విపరీతంగా వచ్చిపోతున్నాయి. పాపం వాని తల్లి కని ఆ పిల్లవాన్ని వాని ప్రారబ్ధాన పారేసుకుపోయింది. ఆమె పోయిందిగాని తన దృష్టులు ఆ పసిపాపని ముఖాన నిలిపి తన శరీరం వాని నీడలో కలిపి ఆమె గతించింది. ఆ పేద ముసలి హృదయం కదిలికదిలి కరుణగా మారిపోయింది.

ఉండ యిల్లులేదు వండ ప్రొయ్యిలేదు- కట్ట గుడ్డ లేదు కడుపున కూడు లేదు. లేదన్న మాటకు విధి విరామం లేదు- వానికున్నవి ఆకువులు- పసతీరాలిన ఆకువులు- మంచులాగ మెరో మాయమయిన ఆ నాటి ప్రేమచిహ్నం- ఆ కొడుకు ఆశల్ని దాకా పెంచుకుంది పాపం—కాలం ఆమె మీద నిష్కారణ వైరం సాధించింది. కడలేని కాఠిన్యం చూపింది-ఆ జాత్రవృద్ధ సంగంకి తండ్రి విడిచేసింది- తన కూపియుంది- ఇంకా కలకాలం ఉండాలి.

కితకావరు చూస్తారు. కూలివాలి చేయటానికి సత్వంలేదు- కూడు కావాలి- ఆ గసాల నడుమ నించి కొంతసేపూ, కూర్చుండి కొంతసేపూ, ఆకాశాన దేవుణ్ణి చూపి, అంటుకొనిపోయిన కడుపు చూపి, ఆడుతూన్న పిల్లణ్ణి చూపి, అర్చి కన్నీరు కార్చి-వేదన వెలిబుచ్చి సొమ్మసిల్లి తెప్పిరిల్లి- హాహాకారాలతో ఆసను ప్రేంచుకొనీ- తెగిన కొన లతుక్కునీ- వేదన-విపరీతవేదన రగిలే హృదయతీక్ష్ణతను వాడి- మాడి- గోడుపడుతున్నాడా ముదుసలి.

ముదుసలి కాదు నిజంగా- ప్రతినరమూ పట్టి లాగేసే దారిద్ర్యంలో నున్నవానికి ముసలితనం కాక యౌవన మెలా వస్తుంది.

యౌవన మెవరిది ? సంతుష్టహృదయులిది ! సౌఖ్యము ననుభవించేవారిది.

తనకేది-అహా-ఏమీ నీరసం !

పంద్రెండు గంటల కాలము విధీ విరామమూ లేక ఎడపదడప త్రాగిన నీళ్ళు తప్ప మరి ఆహారమే లేక ప్రతిజీవి నీ ప్రభుకోటిలోని వానిగా భావించి యాచించి సంపాదించిన ధనము తనముందు పరచిన ప్రాతగుడ్డలో ఉంది. అందులో ఏ కరుణగల చేతి నుండో ఒక దమ్మిడీ ఊటిపడ్డప్పుడల్లా-ఆశకొనలు కదిలేవి-అనేకవిధమయిన అమాయికపు ధైర్యం కొనసాగేది-

చీకటిపడిపోయింది. ఇల్లు చేరుకోవాలి, ఇల్లే మిటంది ఊరిబయల నున్న రావినీడ- అక్కడే తన ఆస్తి పగిలిన కుండ, కారగా మిగిలిన గుక్కెడు నీళ్లు- ఎంకాకు రాలి, ఎగసిన ధూళి గ్రమ్మినవి- అయినా అది వానికి తలదాచుకొను చోటు- అది వానికి దగ దీర్చుకొను సాధనము.

గుడ్డ నాలుగుకొనలూ వాలి కాలు చెదరకుండ కూడదీసి చిటుకుచిటుకుమని చప్పుడగుచున్నందు లోని నాణెములను కూడదీసినాడు- ఆ చప్పుడు లేదన్న కొంఅతో విసివిన చెవులలో చల్లని సంగీతంలాగు పడింది. వేడిచే ప్రాగిన దప్పులయిన వాని చెవులలో ఆ చప్పుడు- అమృతసారంలాగు పడి ఒకవిధమయిన స్వస్థత నిచ్చింది,

ఆసతో- అసరాలేని ఆనందంతో- ఆ రోడ్డు ప్రక్క దీపపు వెలుగులో ఆ గుడ్డలో ప్రోగుపడిన నాణేముల పరీక్షించేడు- అన్నీ దమ్మిడీలే- పైసాలే.

ఆత్రతగా అవన్నీ చూచేడు. ఎన్నవి? ఒకటీ రెండూ ఏడూ మాత్రమే లెక్కించగలిగేడు. దినమంతా ఆహారం లేని ఒకటిన్నర పొట్టలకు తగిన ఆహారం ఆ సొమ్ము దమ్మిడీలతో వస్తుందా? రాదు అయితే ఏం చెయ్యాడం, ఎవరు కనిపెడతారా పొట్టలను.

ఏడుదమ్మిడీలూ రొట్టెల వర్తకుని చేతిలో పెట్టి ఒక రొట్టె చిన్నముక్క ఇమ్మని బ్రతిమాలేడు. వాడా దమ్మిడీలు పరీక్షించి పరీక్షించి, ఒకటి చెల్లదని ఆ యాచకుని చేతిలో పడవేసి అరకాను తగిన రొట్టె మాత్రం తినగంపలోని దించి వాని చేతిలో పెట్టి పొమ్మన్నాడు- గినులాడవద్దన్నాడు- ధర్మాలికి రొట్టెలు లేవన్నాడు- పొమ్మన్నాడు- ఆ యాచకుడు. రొట్టె వైపాత్రంగా చూచి-నోట గుటుకలు మ్రింగుతూ తన చేయూతగా తన చుట్టూ తిరుగుతూన్న కిత్తణ్ణెత్తుకొని గృహోన్ముఖుడైనాడు.

కిత్తడు రొట్టె యిమ్మని తండ్రి నడిగేడు-బసకు పోయి యిస్తాను- చీకటి- జనసమ్మర్దం ఇక్కడ కాదన్నాడు వానితో- వాడు తండ్రిభుజంమీది నుంచి- రొట్టి! రొట్టి! అని ఆకలిపాటుకు పల్లవిగా జాలిగా ఉండీ ఉండీ పలవరిస్తున్నాడు.

ఆ చెట్టుమూల చేరుకున్నారు- బహుళ పక్షారంభపు పసరం వెన్నెల వెలుగుమాత్రం ఉంది. బిడ్డని అక్కడ నిలబెట్టి- కుండలో నీళ్లుతోడుక్కొ తీసి చూచుకొని- కాళ్లు రెండూ ముందుకు చాచుకుని రొట్టె రెండు చేతులా పట్టుకొని తల వంచి నిదానంగా చూస్తున్నాడు. వేధిస్తూన్న ఆకలి-తింటే ఆ రొట్టె అయిపోతుందన్న పిరికిదనం.


“అయ్యా! రొట్టి అన్నాడు” కిత్తడు.

“చిదిపి యిస్తాను తొందర పెట్టకు-చిరుముక్కలు చీకటిలో పడిపోతాయి- వ్రేళ్ళు వణకుతున్నాయి- నడచిన ఆయాసంచేత” అని యేమేమో ఆదరణగా జాలిగా కథలాగు కిత్తడికి చెబుతున్నాడు- కిత్తడు- ‘ఊఁ’ అని ఊఁ కొడుతూ వానిమాటల కర్థం తెలిసినట్టే ఆలకిస్తున్నాడు. తండ్రి ఒడిలో తలపెట్టుకొని పడుకొన్నాని- ఆ యాచకుడు- ఆ రొట్టెను రెండుముక్కలుగా చిదిపేసు. ఒకటి పెద్దది-ఒకటి చిన్నది- చిన్నది పెద్దదానిలో సగముంటుంది. ఆ చిదుపుటలో చెదరిరాలిన ముక్కలు ఏరికొని నోట్లో వేసుకొని “కిత్తా” ఇదుగో రొట్టె మాగన్నుపట్టిన కొడుకును లేపి వాని చేతిలో ఆ రొట్టెముక్క పెట్టి తనకున్న సర్వస్వమూ ధారపోసిన త్యాగిలాగు మిలమిలా చూచేడు కొడుకు వైపు- కిత్తడలా పడుకొన్నాని రొట్టె అందుకొని నోటిదగ్గర పెట్టుకొన్నాడు.

ఆ యాచకుడు తన ఒంటరితనం మరచేడు- బావురని నోరు తెరచుకొని తనమీదకూ తన బుడుతనిమీదకూ దూకి వస్తూన్న రేపుపూట వానికి బోతుగా తలపున తగలలేదు. బిగటుగా ఊరుతూన్న నోరు సవరించుకుంటూ చిన్న చిదుపలుగా మలినములయిన కొనగోళ్ళతో రొట్టె చిదిమి నోటిలో వేసికొని- ఆ ముక్కలు నీరయిందాకా నోటిలోనే ఉంచుకొని మ్రింగక చప్పరిస్తూ ఆ చప్పని రొట్టెలోనే అన్ని రుచులూ అన్ని అభిరుచులూ, అన్ని కాలములూ కలసికట్టుగా చూస్తూ, అయిపోతుందేమో అన్న బెంగతో ఆగుతూ ఆగుతూ- ఆనందంలో ఊగుతూ, అటూ

* ఆనందవాణి

— లావెక్కిన దేశపటం —



పంతులు:—“ఒరే ఏమిటిరా! గోడమీది మేప్ చూసి అట్లాగే ఇండియాని గీయమంటే, అంత లావుగా బస్తాలాగ వ్రాశావేమిటి?”

కుర్రాడు:—“ఆ గోడమీద్ది దేశపటం 1901 లో అచ్చయినదండి... ఈ లోగా మన దేశంలో జనసంఖ్య పెరిగిపోయింది గదండీ, మరి బస్తానిండా సరుకు కుక్కి ఉన్నప్పుడు బస్తా లావుగా ఉంటుంది గదా—అట్లాగే నిండా మనుష్యులతో నిండిన మన ఇండియా కూడా లావుగా ఉండదాండీ?”

యిటూ చూస్తూ, అంతింత చిదురులు నోట వేసికొంటూ అలాగ నానిచి నానిచి నములుతూ- ఆప్యాయంగా మ్రింగుతూ, మధ్యమధ్యను లొట్టలు వేసి చెట్టుమీద పిట్టలను నిద్రలేపుతూ ఒడిలో కూర్చునిపెట్టి నిద్రపోతూన్న బుడుతన్ని సైతం మరచి, ఏమీ లేని లోకంగా ఊహలలో కలసిపోయాడు.

అంతవరకూ నిద్రపోతూన్న ఆకలి ఒక్కసారిగా తలయెత్తి తనజోలికి వచ్చిన ఆ యాచకునిమీదికి ఖసుఖసుమంటూ కోరలు చాచిన పాములాగు తిరగబడుతూంది చిన్న చిన్న ముక్కల్ని నోటవేస్తూ దానికి పనికల్పిస్తున్నాడు. ఏం చేస్తుంది ఆ ఆకలి? ఎగసిపడుతూంది- ఎత్తుగా ఎగసి సాగే తిని వేయినాలుక జ్వాలలతో ఆహుతి చేయ మాత్రం జఠరం లేగి జ్వాలలుగా సాగి రొట్టెపిసరుల వలన తెరలిన ఆశతో వాని నిలువెల్లా వ్యాపిస్తూంది. వాని హృదయం- పీకింది- ఇంకా రొట్టె తినూ అని వాని చెవిలో పెద్దహోరులో ఘోషిస్తూంది. న్నాకలనీరు క్రక్కుతూంది- పెదవులు మడిగి విసుతున్నాయి- దడదడా రొండుముక్కలు నోటిలో వేసుకున్నాడు.

ఇంకా చిన్నముక్క చేతిలో ఉంది. అది గ్రచ్చకాయ అంత ఉన్నా కొండంతగా తోచింది వానికి, ఒక్క క్షణం తబ్బిబ్బయి వాడు అది నోటిలో పడేసుకోవటం కూడా నిలువడే. అదేమిటో తెలియని ఆవస వాని ఆవరించింది. చేయి దాన్నగతటు అది మూతిదగ్గరకు పోయి నోటి కందించింది ఆకరిపటి ముక్కను. అంధకారంలో కలసిపోయిన పెన్నిధి అయిపోయినదా రొట్టె భాగం. అయిపోయింది. దైన్యం ముఖాన్ని ఆవరించింది- పట్టినోటిలో నాలుక నాలుగుమూలలా పెదవులసందులా దొరలి, దూరి-ప్రసరించి చప్పబడిపోతూంది- ఆ చలి కాస్తా అంతరించిపోయింది.

అప్పుడు వాని మ్రోల ఆకలి దేవత వికార స్వరూపంతో, ఆ చీకటి వెలుగులో పెనుభూతం





ఏటో ఫెర్రిన్ దివ్యమైన సర్వసాధారణ టానిక్కు. దీనిలో ఏ, డి విటమినులు, ఇనుము, ఇంకా ఆరోగ్యదాయకములైన తదితర ఖనిజములు ఉన్నవి. దీనికిమధురమైన రుచి ఉన్నది.

సెల్లింగ్ ఏజెంట్లు
బెస్టు అండ్ కంపెని, లిమిటెడ్
ఒక ITL ప్రాడక్టు. పోస్టు బాక్సు నెం. 68, మద్రాసు.

తయారు చేయువారు :
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లెబొరేటరీ లిమిటెడ్.
మల్లేశ్వరం, బెంగుళూరు.

లాగు కనబడుతూంది. మంత్రజలంలాగా కుండ లోని నీళ్లు గ్రుక్కెడు గ్రోలేడు. అగ్ని ఉపశమించినట్టు తోచింది వానికి ... భీతి కదలనేలేదు అతి ఒత్తిడిలో అనుగ్రహపుతునకని ఆ పిశాచి నెబడ్డది, వాని ఎద దొలచింది కాదు. కానీ నను చూపిదా-అది దారి దోపిడీ పండేయి ... పూర్వ ... పని చెట్టు. ... శరీరం- చిదురుక్కలో ఆ కుట్టు మానుకోలేదాయను కున్నాడు.

లేచి నేల నున్నను చూసుకొనబోయేడు. ఒడిలో కి తడు వానికంటబడాడు- వాన్ని తలపించి చూచేడు- నోటిదగ్గర తీసిన రొట్టెతో నిద్రపోతున్నాడా బాగ తెలు. సనుసు దీసిన చోట వానిని మెల్లగ పడుండబెట్టి వాని ప్రక్కను తానుకూడ సాగువారేడు- శరీరమంతా బీకుతూంది- హృదయం లాగుతూంది. కూతు చిత్తు చేస్తూంది. నిద్ర పట్టదు. నిలుకడ లేదు పడుకలో లేచి దిగ్గన కూర్చున్నాడు- తిరుగా సాగువారేడు- నారాయణా యని రాత్రి హృదయం పగిలేటట్టు అరచేడు- ఉన్నారని నిటూర్చేడు- చెట్లకొమ్మలలోని గాలికి చేదోడువాదోడుగా- తిరుగా లేచికూర్చున్నాడు- నిదురపోతూన్న బుడుతనివైపు చూచేడు- ఇంకా వానిచేతిలో ఆ రొట్టెముక్క అలాగే ఉంది. వానిముఖంమీదికి వంగేడు- వెచ్చవెచ్చని ఊపిరి విడుతూ వాడు నిద్రపోతున్నాడు- అంతే చాలు ననుకున్నాడు. తనతోపాటు వాడు బాధపడలేదే...ఆ రొట్టెముక్కవైపు చూచేడు- వాని ముఖం చూచేడు- వాడు వదలినట్టునూ ... గింది వానికి- రానున్న గొప్ప ఆపద తెలిసినవాని లాగు బెంబేలయిపోతూ ఆలోచించేడు- చేయి ముఖానికడ్డు పెట్టుకున్నాడు. చెదిరే దృక్కులతో నలుదిక్కులా మసక వెలుగులోకి చూచేడు-గిలగిల తిప్పి వంచికోని ఆలోచన లేని హృదయంలో ఆలాటి ప్రమాద మూగకొన్నాడు- అనుకోకుండా వాని నోరు కదలింది చేయి కదలింది అందుకొంది ఆ చేయి ఎటువంటిదినా, శూన్యమే తగిలే చేతికి- తగిలింది- బుడుతని చేతి రొట్టెముక్క- కబంధునిలాగటు చూడకుండ ఆ రొట్టెముక్కను గ్రహించింది వానిచేయి- మొరపువేగంతో దానిని వాని నోట పడవేసింది!

మసకున్నవరు లొంగని నోరు నమలుతూంటా రొట్టెముక్కను. ఆంలిదేవత మందహాసం చేసిట్టయింది. కాస్త శాంతి నెలకొన్నట్టయింది-

తుపాను ముందు శాంతి లేగింది. పుత్రవాత్సల్యం- తుపానులో పంద్రదంలాగు ఆత్మ నిరసనం బంధుూ మారుతంలాగు రేగింది- నొక్కుకోనిపోయాడా శాంతిపడుమా-తన శరీరమూ మనసూ ... ఉద్రేకిస్తే తా నెక్కడ?

పుణ్యానికి పోతే !—

# రోజుల ప్రభావం

గొల్లపూడి వెంకటేశ్వరరావు

★

నేనున్న యింటి ప్రక్కభాగంలో క్రొత్తగా ఒక అరవాయన ప్రవేశించాడు. పెళ్లాం, పిల్లలూ, ఉన్నట్టు లేదు. వచ్చిందిమొదలు ఏదో బాధతో మూలుగుతూనే వున్నాడు. 'ఏం జబ్బో ఏమో మరి? కాస్త కనుక్కువస్తే మర్యాదగా వుంటుంది. తోటి సోదరుడు బాధపడుతూంటే సహాయంచేసేది లేకపోగా పరామర్శించకుండా కూర్చోవడం బాగుండదు' అనుకుని వారిగుమ్మం దగ్గరకు పోయి తలుపు తట్టాను.

'యారది?' కర్ణకఠోరస్వరం వినబడింది లోపలనుంచి.

ఎవరంటే ఏమి చెప్పను? నన్నాయన ఎరుగడాయెరి. ఏమీ మాట్లాడక మళ్ళీ తలుపుకొట్టాను. విసుక్కుంటూవచ్చి తలుపు తీశాడు.

'యార్ కావాలయ్యా నీరు?' అని ప్రశ్నించాడాయన కళ్ళీ నములుతూ.

'నేను ఈ ప్రక్కభాగంలోనే వుంటున్నాను లెండి. మీరు వచ్చిందగ్గున్నుంచీ మూలుగుతూనే వున్నారు పాపం. ఇప్పుడు జబ్బు కాస్త నిమ్మళంగా వుందా?' అని పరామర్శించాను.

'మూడు వాయె, పై త్రైకారి. ఎన కెన్నరోగం? నాన్‌ద సంగీత పాటకుడ్ని. కూనరాగాలు అలాపించుకొందును' కసరికొట్టాడు అరవసోదరన్. పుణ్యానికి పోతే పాపమెదురయింది.